హయత్‌నగర్‌లో హైడ్రా అధికారుల సర్వే..

కాలువను పూడ్చిన వెంచర్ నిర్వాహకులు.. పట్టించుకోని ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు

మాసబ్ చెరువు వరద కాలువను పరిశీలిస్తున్న హైడ్రా అధికారులు

మట్టి పోసి చదును చేసిన కాలువను పరిశీలిస్తున్న సిబ్బంది

హయత్‌నగర్, ఫిబ్రవరి 12 : హయత్‌నగర్ మండల రెవెన్యూ పరిధిలోని అన్మగల్ హయత్‌నగర్‌లో సర్వే నం.69, 70, 71లకు ఆనుకొని ఉన్న వరద కాలువ సరిహద్దులను ఇరిగేషన్ అధికారులతో కలిసి బుధవారం హైడ్రా అధికారులు పరిశీలించారు. హయత్‌నగర్ నుంచి మునగనూరుకు వెళ్లే రోడ్డులో హిందూ శ్మశాన వాటికకు ఎదురుగా ఉన్న వెంచర్‌లో నిర్వాహకులు వ్యర్థాలతో స్థానికంగా చదునుచేస్తున్నారు. తుర్కయాంజాల్ మాసబ్ చెరువు నుంచి పెద్దఅంబర్‌పేటకు వెళ్లే చెరువు కాలువను కూడా పక్కనే ఉన్న వెంచర్ నిర్వాహకులు మట్టితో పూడ్చివేసినట్లు స్థానికుల ఫిర్యాదుతో హైడ్రా అధికారులు, ఇరిగేషన్ సిబ్బందితో వచ్చి పరిశీలించా రు. ఇరుశాఖల అధికారులు చర్చించి మాసబ్ చెరువు కాలువలోకి వెంచర్ నిర్వాహకులు వ చ్చారా.? లేదా.? అన్న దానిపై నిర్ధారణకు వస్తామని ఇరిగేషన్ ఏఈ సతీశ్ తెలిపారు.

పట్టించుకోని అధికారులు..

హయత్‌నగర్ మండల రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.69, 70, 71లకు ఆనుకొని తుర్కయాంజాల్ మాసబ్ చెరువు నుంచి వచ్చే వరద కాలువలో పక్కనే ఉన్న వెంచర్ ని ర్వాహకులు యథేచ్ఛగా ఇళ్ల వ్యర్థాలు, మట్టిని పోయించి చదును చేస్తున్నా స్థానిక ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు కనిపించడం లేదా.? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా హైడ్రా ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి మాసబ్ చెరువు వరద కాలువను కబ్జాను తొలగించి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలనిప్రజలు కోరుతున్నారు.

రంగరాజన్‌పై దాడి చాలా బాధకరం

ఆర్కేపురం, ఫిబ్రవరి 12 : చిలుకూరు బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి చాలా బాధాకరమని శ్రీ శైవ క్షేత్ర పీఠాధిపతులు పరమపూజ్య శ్రీ శివ స్వామిజీ , శ్రీ రుద్రయోగి స్వామిజీ అన్నారు. రంగరాజన్‌పై దాడి విషయం తెలుసుకున్న స్వామిజీ బుధవారం రంగరాజన్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శైవ క్షేత్రం ప్రధాన కార్యదర్శి ఎల్‌వీ కుమార్, శ్రీ శైవ క్షేత్ర వనితా శక్తి ఇంటర్నేషనల్ తెలంగాణ నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ వి.కోటేశ్వర్‌రావు, వాసవీ ఇంటర్నేషనల్ పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జగిని శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంచం శ్రీదేవి, వనితా శక్తి తెలంగాణ జాయింట్ సెక్రటరీ దేవిక ఉన్నారు.

దాడిచేసినవారిపై చర్యలు తీసుకోండి..

బడంగ్‌పేట, ఫిబ్రవరి 12: చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మహేశ్వరం నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం నాయకులు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే ఎంతో పేరుగాంచినది బాలాజీ టెంపుల్ అని అన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి పాదాల చెంత రోజూ సేవ చేసేవారి వారిపై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. ధర్మకర్త, ప్రధానార్చకుడు రంగరాజన్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఏదో శ్రీరామ రాజ్య స్థాపన చేస్తాం, హైందవ ధర్మ పరిరక్షణ చేస్తాం అని చెప్పుకుంటూ బ్రహ్మశ్రీ రంగరాజన్ గారి ఇంటికి వెళ్లి, వారిని దుర్భాషలాడుతూ, దాడి చేయడం దారుణమన్నారు. ప్రభు త్వం దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ప్రమోద్ కొటార్, ప్రధాన కార్యదర్శి, వేముల రాజేశ్వర రావు , తదితరులు పాల్గొన్నారు.

గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్

ఆత్మగౌరవ నినాదం సభలో పాల్గొన్న చిరంజీవులు, తదితరులు

ఆర్కేపురం, ఫిబ్రవరి 12 : కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి కులంవారికే కాదు రాష్ట్ర బీసీ బహుజనులందరికీ బాపూజీ అని మజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు పేర్కొన్నారు. బుధవారం కొత్తపేట చౌరస్తాలో ఏర్పాటు చేసిన తెలంగాణ బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షుడు బొమ్మ రఘురామ్ నేత ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మగౌరవ నినాదం సభలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, పలువురు ప్రముఖలతో కలిసి చీరంజీవులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో మంత్రి పదవికి రాజీనామా చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని.. మలిదశ తెలంగాణ ఉద్యమంలో చుకుకుగా పాల్గొని యువకులకు ఆదర్శంగా నిలిచిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు అని తెలిపారు. బీసీలంతా ఏకమై రాజ్యాధికారం చేపట్టాలనేదే బాపూజీ కల అని తెలిపారు. తక్కువ జనాభా ఉన్న ఆగ్రవర్ణాల చేతిలో రాజ్యాధికారం పెట్టలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దుస్స యాద గిరి, పిడికిలి రాజు, తడక యాదగిరి, కర్నాటి వెంకటేశ్, లక్ష్మీనారాయణ, నరేందర్, రాజు, మణికంఠ, తదితరులు ఉన్నారు.

చీకటి వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు..

బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్సీ వాణీదేవి

కందుకూరు, ఫిబ్రవరి 12 : రాష్ట్ర ప్రభుత్వం పురాతన దేవాలయాల అభివృద్ధి కృషి చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వాణీదేవి కోరారు. కందుకూరు మండల పరిధి, పులిమామిడి గ్రామంలోని చీకటి వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని కోరారు. దేవాలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. మాజీ సీఎం కేసీఆర్ దేవాలయాలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారనిఅన్నారు. ఎన్నో పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేశారని తెలిపారు. దేవస్థాన చైర్మన్ మొకరాల రాజశేఖరశర్మ, భాస్కర శర్మ , మాజీ వైస్ ఎంపీపీ సంధ్య, దా మోదర్ గౌడ్, పాండురంగారెడ్డి, ఎండీఓ సరితారవీందర్ రెడ్డి , వెంకటేశ్, మహేందర్ రెడ్డి, మహేశ్, యాదయ్య , పంచాయతీ కార్యదర్శి రాజుగౌడ్, మండల పరిషత్ సూపరింటెండెంట్ సులోచన, రవీందర్‌రెడ్డి , రవికుమార్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు

వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఫార్మసీ (పీసీఐ) పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలతో పాటు బీసీఏ అన్ని సెమిస్టర్ల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఓయూ దూరవిద్య కేంద్రమైన పీజీఆర్ఆర్ సీడీఈ ద్వారా అందించే బీఏ, బీబీఏ, బీకామ్, బీసీఏ తదితర యూజీ కోర్సు లతోపాటు ఎమ్మెస్సీ స్టాటిస్టిక్స్ కోర్సు ఫలితాలను విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

విద్యుత్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

జెండాను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

కందుకూరు. ఫిబ్రవరి 12 : విద్యుత్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని 1104 సంఘం నాయకులు కోరారు. సంఘం స్థాపించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా ప్లాటినం జూబ్లీ వేడుకల్లో భాగంగా బుధవారం కందుకూరు డీఈ కార్యాలయం ఎదుట సంఘం జెండాను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం నాయకులు రమేశ్‌కుమార్ , శ్రీనివాస్, శ్రావణ్‌లు మాట్లాడుతూ.. తమ సంఘం ఏర్పడిన నాటి నుంచి కార్మికుల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యుత్ సిబ్బంది సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరారు. కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రామనాథం, ప్రభుదాసు ,వహీద్, నరసింహ, ఆస్య నాయక్, చంద్రశేఖర్, శ్రీను ,శేఖరాచారి, కార్మికులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

బడంగ్‌పేట, ఫిబ్రవరి 12 : బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32 డివిజన్లలో ఎక్కడ అక్రమ నిర్మాణాలు చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ సరస్వతి హెచ్చరించారు. ఇప్పటికే అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. నోటీసులకు కొంత గడువు ఇచ్చామని ఆమె పేర్కొన్నారు. నోటీసులకు స్పందించకపోతే యాక్షన్ ప్లాన్ ఉంటుందన్నారు. కార్పొరేషన్ పరిధిలో ఎవరు ఇండ్ల నిర్మాణం చేయాలనుకున్న తప్పనిసరిగా మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి తీసుకోవాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవన్నారు. నిర్మాణదారులు ఇంటి అనుమతి తీసుకోవాలని తెలిపారు. ఇటీవల కొన్ని అక్రమ నిర్మాణాలను తొలగించడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి మహేందర్ రెడ్డి

కందుకూరు, ఫిబ్రవరి 12 : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని ఆ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందని వివరించారు . గ్రామాల్లో మాజీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి కనబడుతుందని, నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కృషితో అభివృద్ధి బాగా జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అయినా పల్లెల్లో అభివృద్ధి కోసం కృషి చేసింది ఏమీ లేదని, దీంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. ఇప్పటికి ఇప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే బీఆర్ఎస్ పార్టీ అత్యధిక జడ్పీటీసీలు ఎంపీటీసీలు, సర్పంచ్ లను సొంతం చేసుకుంటాం తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఎన్నికలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మహేశ్వర నియోజకవర్గం కందుకూరు మహేశ్వరం మండలాల్లో అత్యధిక ఎంపీటీసీలు, సర్పంచులు, రెండు జెడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటామని దీమా వ్యక్తం చేశారు.

వైభవంగా విజయదుర్గ మల్లేశ్వరస్వామి కల్యాణం

సైదాబాద్ మాత మైదానంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు

సైదాబాద్, ఫిబ్రవరి 12 : సైదాబాద్ మాత మైదానంలో శ్రీ విజయ దుర్గామాత ఆలయంలో బుధవారం విజయ దుర్గ మల్లేశ్వరస్వామి కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. మల్లేశ్వరస్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగిపోయింది. కన్నుల పండువగా జరిగిన కల్యాణాన్ని తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ

సైదాబాద్, ఫిబ్రవరి 12 : సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఎస్‌బీహెచ్ జీఏ 2 కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం పారిశుధ్య కార్మికులకు కొత్త దుస్తులు, చీరలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం కాలనీలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు కొత్త చీరలు, దుస్తులను అందజేసి కాలనీవాసులు తమ ఉదారత్వాన్ని చాటుకున్నారని అన్నారు. కాలనీలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న పనులను గుర్తించి, కార్మికుల కోసం చేస్తున్న సహాయం, మంచి కార్యక్రమాల పట్ల ఆమె వారిని అభినందించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణ మురళి, రాజేశ్వరరావు, సత్యనారాయణ మూర్తి , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భవనంపై నుంచి పడిన విద్యార్థినికి స్నేహితుల సాయం

కందుకూరు మండల పరిధిలోని నెదునూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009-2010 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు తోటి విద్యార్థినికి ఆర్థిక సాయం చేశారు . స్నేహితురాలు రాధికా భవనం పై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి గాయాలయ్యాయి. దీంతో వైద్యఖర్చుల నిమిత్తం ఆ సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు ఆపదలో ఉన్న తోటి విద్యార్థినికి రూ.50వేలు అందజేశారు. *– కందుకూరు, ఫిబ్రవరి 12*

టాస్ సైదాబాద్ మండల కమిటీ..

సైదాబాద్, ఫిబ్రవరి 12: తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమైఖ్య (టాస్) సైదాబాద్ మండల నూతన కమిటీని బుధవారం సింగరేణి కాలనీలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీ కన్వీనర్‌గా బి. పుష్పలత, కో కన్వీనర్‌గా ఎన్.ప్రవీణ, సెక్రటరీగా లావణ్య, ట్రెజరర్‌గా భవానీ, సభ్యులుగా కావ్యశ్రీ, సౌమ్య, కీర్తన, నిర్మల, సంగీతలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ సభ్యులు సంతోషి, సాయిలక్ష్మి, అలివేలు, షేక్ మహమూద్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం

సైదాబాద్, ఫిబ్రవరి 12: తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (1104) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆస్మాన్ ఘాడ్ సబ్ డివిజన్ కార్యాలయం ఆవరణలో యూనియన్ జెండాను ప్రాంతీయ ఉపాధ్యక్షుడు కందుకూరి రామకృష్ణానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ ఉద్యోగుల గుండెచప్పుడు అయినటువంటి 1104 యూనియన్ 75 వసంతాలు పూర్తిచేసుకుని 76 వ వసంతంలోకి అడుగు పెట్టిందన్నారు. కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసే ఏకైక యూనియన్ త మదేదని అన్నారు. ప్లాటినం జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా కేకులు కట్ చేసి జెండా ఆవిష్కరణకు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోప్రాంతీయ అధ్యక్షుడు మీర్జా సమద్ బేగ్, ప్రాంతీయ కార్యదర్శి స్వామి గౌడ్, ప్రాంతీయ అదనపు కార్యదర్శి తిరుపతి, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు హైమద్ అలీ, అదనపు కార్యదర్శి యాదగిరి, కోశాధికారి హరికృష్ణ పాల్గొన్నారు.

బీఎఫ్ఏ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఎఫ్ఏ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఎఫ్ఏ అప్లైడ్ ఆర్ట్స్, పెయింటింగ్ అండ్ ఫోటోగ్రఫీ కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 19 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్ సైట్ లో చూసుకోవాలని సూచించారు.

కొత్త రేషన్ కార్డుల కోసం బారులు

సైదాబాద్ ఫిబ్రవరి 12 : కొత్త రేషన్ కార్డు ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవడానికి మీ-సేవా కేంద్రాల వద్ద జనం బారు లు తీరారు. మలక్‌పేట సివిల్ సప్లై ఆఫీసు వ ద్ద బుధవారం మలక్‌పేట నియోజకవర్గంలో ని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు త మ దరఖాస్తులను అందించడంతోపాటు ఇప్పటికే రేషన్ కార్డుల్లో ఉన్న తప్పొప్పులను, కొత్త పేర్లను సరిదిద్దుకోవడానికి దరఖాస్తు చేయడానికి ప్రభుత్వం అవకాశం కల్పించడంతో చాలామంది తరలివచ్చారు. దీంతో రహదారిపై ట్రాఫిక్ అంతరాయం కలిగింది. సివిల్ సప్లై ఆఫీసు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాపోయారు. ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని, అధికారు లకు ఆ బాధ్యతలు అప్పగించాలని కోరుతున్నారు.

బీఓఎం శాఖలు ప్రారంభం

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర(బీఓఎం)నగరంలోని చింతల్, బీఎన్‌రెడ్డి నగర్‌లలో నూతనంగా రెండు శాఖలను బుధవారం ఏర్పాటు చేసింది. ఈ మేరకు చింతల్‌లో బ్రాంచ్‌ను బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్, బీఎన్‌రెడ్డి నగర్‌లో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర హైదరాబాద్ జోన్ జోనల్ మేనేజర్ జీఎస్‌డీ ప్రసాద్, డిప్యూటీ జోనల్ మేనేజర్ హరికృష్ణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో చింతల్‌లో 71, బీఎన్‌రెడ్డి నగర్‌లో 72వ బ్రాంచ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డిజిటల్ లావాదేవీలు, మొబైల్ బ్యాంకింగ్, ఉచితంగా ఆర్‌టీజీఎస్, ఎన్‌ఈఎఫ్‌టీ, యూపీఐ తదితర అధునిక సేవలు తమ బ్యాంక్‌లో లభ్యమవుతాయని స్పష్టం చేశారు.

– సిటీబ్యూరో, ఫిబ్రవరి 12(నమస్తే తెలంగాణ)

రహదారులపై చెత్త వేయవద్దు..

బడంగ్‌పేట, ఫిబ్రవరి 12 : బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పారిశుధ్యం లోపించకుండా చర్యలు తీసుకుంటున్నామని పారిశుధ్య విభాగం అధికారి వంకాయల యా దగిరి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడు తూ.. కాలనీలో డ్రైనేజీల సమస్య రా కుండా నిత్యం కాలనీలో పర్యటించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. చెత్తను రోడ్ల మీద వేయకుండా పర్యవేక్షణ చేపడుతున్నామని, ఎవరైనా రోడ్లమీద వేసినట్లయితే వారికి జరిమానా వేస్తున్నామని తెలిపారు. చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త ఆటోల్లోనే వేయాల ని విజ్ఞప్తి చేశారు. తడి, పొడి చెత్తను వేరుచేసి ఆటోలో వేయాలని అన్నారు. కాలనీల్లో తడి, పొడి చెత్తపై అవగాహ న కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కాలనీ అసోసియేషన్ వారు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. పారిశుధ్యంలోపిస్తే పలు స మస్యలు వస్తాయని అన్నారు. అన్ని కా లనీల్లో స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నామని పేర్కొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి

ఆర్కేపురం, ఫిబ్రవరి 12 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి అన్నారు. తమలపాకుల హర్షలత ఆధ్వర్యంలో ఆర్కేపురంలో నిర్వహించిన తెలంగాణ ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు బుధవారం నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు జెర్సీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తాచాటాలన్నారు.

సన్మానం..

ఎల్బీనగర్, ఫిబ్రవరి 12 : కొత్తపేట న్యూ మారుతీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన నీరంకి రవిని కొత్తపేట యువ చైతన్య యువజన సంఘం ప్రతినిధులు కలిసి సన్మానించారు. యువ చైతన్య యుత్ అసోసియేషన్ అధ్యక్షుడు మోరు పరమేశం, ఉపాధ్యా క్షుడు కమతం మహేందర్, ప్రధాన కార్యదర్శి సామలేటి సాయి, రాజుతో పాటుగా పలువురు యువకులు రవికి శుభాకాంక్షలు తెలియజేశారు.

జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకామ్, ఎంఎస్.డబ్ల్యూ, ఎంలిబ్ఐఎస్సీ, ఎంజేఅండ్ఎంసీ, ఎంకామ్ (ఐఎస్) తదితర కోర్సుల రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపరు రూ.1,000 చొప్పున చెల్లించి ఈ నెల 18వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ఫలితాలపై చాలెంజ్ వాల్యుయేషన్ కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్కు రూ.10,000 చొప్పున చెల్లించి ఈ నెల 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్ www. osmania. ac. inలో చూసుకోవచ్చని సూచించారు.

జైళ్లశాఖ వార్షిక స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

సైదాబాద్, ఫిబ్రవరి 12: చంచల్‌గూడలోని సికా పరేడ్ గ్రౌండ్ లో బుధవారం తెలంగాణ జైళ్లశాఖ 7వ రాష్ట్ర స్థాయి వార్షిక స్పోర్ట్స్ మీట్ -2025ను హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా, జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా రవిగుప్తా మాట్లాడుతూ.. స్పోర్ట్స్ మీట్‌ల ద్వారా సిబ్బందిలో శారీరక దృఢత్వంతోపాటు సిబ్బంది మధ్య స్నేహ సంబంధాలకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. జైలు ఉద్యోగమనేది ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు దోహదం చేస్తాయన్నారు. ముఖ్య అతిథులు క్రీడా జెండాను ఎగురవేసి, పావురాలు, బెలూన్లను ఎగురవేసి, పోలీసు క్రీడా జ్యోతిని వెలిగించి, మూడు రోజుల పాటు జరిగే పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ ఐజీలు రాజేశ్, డీఐజీలు మురళీబాబు, డాక్టర్ శ్రీని వాస్, సంపత్, చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్, రామచంద్రం పాల్గొన్నారు.